# అనగనగా ఒక కథ

జ్ఞం

## 1950

ఆకారానికి చెప్పాలంటే... నేను ఎన్టీఆర్ అంత అందగాణ్ని కాదు.. ఏయన్నార్ అంత టాలెంటెడ్ కాదు. సినిమాల్లోకెళ్లాలన్న ధ్యాస రంగస్థల నటుడుగా చప్పట్లు కొట్టించుకుంటోన్నప్పుడు కలిగింది. చలో మద్రాస్ అనుకొని ఎవరెవరినో పట్టుకొని ఒక రకంగా వేషం సంపాదించాను.

## 1960

పదేళ్లు కష్టపడ్డాక నాకో పదిహేను సినిమాల చరిత్ర వచ్చింది. డైలాగ్ చెప్పడంలో నేను పర్వాలేదనే పేరు సంపాదించుకున్నాను. ఎస్వీ రంగారావ్ అంత గొంతు లేదు కానీ నేనూ పర్వాలేదనే అనిపించుకుంటున్నాను. నా సినిమాలు కూడా హిట్ రేంజ్‌కి వస్తున్నాయి. ఇంటి ముందు కార్లు నన్ను తీసుకెళ్లడానికి వస్తున్నాయి.. నేనూ కారు కొంటే అనే థాట్ బయల్దేరింది. మా ఆవిడ మీకేంటండి.. ఉ.. అంటే కారొస్తుంది. ఏ స్టూడియో వాళ్లో పంపిస్తారు అని ముచ్చటపడిపోతూ నా ముచ్చటకు బ్రేక్ వేస్తోంది.

## 1970..

సినిమా తీద్దామని సరదా పుట్టింది. బ్యాంక్‌లో డబ్బులు కూడా దండిగానే ఉన్నట్టు అనిపించింది. నా రియల్ టాలెంట్ నిరూపించుకోడానికి సొంత సినిమా తీయడమే మంచిదని అనిపించింది. సినిమా తీశా... దాంట్లో నేను ఎన్టీఆర్, ఏయన్నార్, ఎస్వీఆర్ చేసే పాత్రలన్నీ పెట్టుకున్నా. అన్నీ నేనే చేశా. సినిమా విడుదలైంది. ఆహా అంటూ ఓహో అంటూ అందరూ మెచ్చుకున్నారు. ఇంకో సినిమా తీయమంటూ మా టెక్నీషియన్లు అందరూ రెచ్చగొట్టారు. మొదటి సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడిందన్న సంగతి రెండో సినిమా మొదలెట్టేటప్పటికి నాకు తెలియలేదు.

## 1980..

ఇల్లు అమ్మేయాలి. అప్పులు మురిగిపోయాయి. రెండో సినిమా కూడా అచ్చిరాలేదు. నన్ను రెచ్చగొట్టినవాళ్లే నాకు చిచ్చుపెట్టారనిపిస్తోంది. నేను ఎవర్ని..? ఆఫ్ట్రాల్ నటుణ్ని అని - తెలిసేటప్పటికీ అద్దింట్లోకి చేరిపోయాను. మా ఆవిడ ఒంటి మీద బంగారం కూడా దుకాణాల్లోకి వెళ్తేగానీ నేను విముక్తుణ్ని అవలేదు.

## 1990..

ఏవండీ... నటుణ్ని.. మే బీ.. రెండు వందల సినిమాలు చేసుంటాను. మీకు ఎంతో కొంత వినోదం కల్గించి ఉంటాను. నిర్మాతనై లాస్ ఐపోయినా నటుడుగా మీ గుండెల్లో నిలిచే ఉంటాను. హెల్ప్ మీ టూ లివ్..

నేను ముష్టివాణ్ని కాదు.. కానీ... అడుక్కు తినడం తప్పనిసరి అవుతోంది. సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలు ఎన్నింట్లో నటించినా మీ అభిమానం చూరగొన్నా.. నాకెందుకో అడుగడుక్కీ అట్టడుక్కీ... వెళ్లిపోతున్నాననిపిస్తోంది.

## 2000..

ముసలివాణ్ని అయిపోయాను. కార్టెక్టర్ ఆర్టిస్ట్‌గానైనా నన్ను పిలవచ్చుగా. ఎవరూ పిలవట్లేదు. తరాలు మారిపోతున్నాయి. నేనెందుకూ పనికిరాని వాడ్ని అయిపోతున్నాను.

''దేవుడా.. నన్ను ఏం చేయదల్చుకుంటున్నావ్..'' అని రోజూ ప్రార్థన చేస్తున్నాను. ఇంతకన్నా ఇంక ఏం చేయగలను. భార్యా పిల్లలు కూడా నా అభిమానుల్లాగే దూరమైపోతున్నారు. ఇద్దరో..ముగ్గురో.. ఫోన్ చేస్తే నా ఆకలి కేకలు విని అప్పు అడుగుతాడనుకుని ఫోన్ పెట్టేస్తున్నారు.




Advt




ఇల్లు అమ్మేయాలి. అప్పులు మురిగిపోయాయి. రెండో సినిమా కూడా అచ్చిరాలేదు. నన్ను రెచ్చగొట్టినవాళ్లే నాకు చిచ్చుపెట్టారనిపిస్తోంది. నేను ఎవర్ని..? అఫ్టాల్ నటుణ్ని అని - తెలిసేటప్పటికీ అద్దింట్లోకి చేరిపోయాను. మా ఆవిడ ఒంటి మీద బంగారం కూడా దుకాణాల్లోకి వెళ్తేగానీ నేను విముక్తుడ్ని అవలేదు.

ఒక వ్యక్తి ఆకాశంలో ఎగిరి నక్షత్రంలా వెలగాలి గానీ ఆకాశం నుంచి జారిపోకూడదు. ఈ 'తార'ల బతుకు అలాగే అవుతోంది. నేలకి జారిపోతున్నాను. నేను పడిపోయినప్పుడు మీరందరూ సంతాపసభలు..మా ఇంట్లో వాళ్లు తద్దినాలు పెడ్తారనుకుంటాను. ఏం వద్దు... నాకొక ముద్ద ఇప్పుడు పెట్టండి చాలు.

**2010..**

నేను లేను.. నా శతజయంతి జరుగుతోంది. ఎవరు వాళ్లంతా? నా అభిమానులట.. ఇన్నాళ్లూ నాకు తెలియలేదు. అప్పుడే వచ్చి నాకో ముద్ద పడేస్తే నేనీ శతజయంతిలో పాల్గొనేవాణ్ని కదా. నా దుఃఖం ఎవ్వరికీ అర్థం కాదు. ఇంతే..

☆